మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :18 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 12-06-2024 పేజీలు :4 వెల : 2రూ

# కేసీఆర్‌కు నోటీసులు



- కరెంటు కొనుగోళ్లో రికార్డులను చూస్తే మీరే నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది
- లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలి.. జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఆదేశం
- జూలై 30 వరకు గడువు కోరిన మాజీ సీఎం.. ఈ నెల 15లోపు వివరణ ఇవ్వాలన్న కమిషన్
- మొత్తం 25 మందికి నోటీసులు.. ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి విద్యుత్కేంద్రాల నిర్మాణంపై విచారణ
- అర్వింద్ కుమార్ లేఖ కీలకం.. కమిషన్‌కు మరిన్ని వివరాలు ఇవ్వనున్న రఘు, కోదండ, వేణుగోపాల్, తిమ్మారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జూన్ 11 ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. 'రికార్డులను పరిశీలిస్తుంటే ఆ నిర్ణయాలన్నీ మీరే తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఆయా అంశాల్లో మీ పాత్రపై లిఖితపూర్వకంగా వివరాలు అందించాలి' అని పేర్కొంది. కాగా తనకు జూలై 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని కేసీఆర్ విజ్ఞప్తి చేయగా.. కమిషన్‌కు అందుబాటులో ఉన్న పరిమిత సమయం దృష్ట్యా అప్పటి వరకూ గడువు ఇవ్వలేమని, ఈ నెల 15 లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది.మంగళవారం కమిషన్ కార్యాలయంలో జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఈ వివరాలు వెల్లడించారు. గత నెలలో కేసీఆర్‌తోపాటు మొత్తం 25 మందికి (వీరిలో పలువురు ప్రభుత్వ అధికారులు) నోటీసులు ఇచ్చామని, కొందరిని కమిషన్ ఎదుట హాజరుకావలసిందిగా కోరగా, మరికొందరిని లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని పేర్కొన్నామన్నారు. ఛత్తీసగఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం వల్ల కలిగే నష్టంపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(టీఈఆర్సీ)కి ఇంధనసమయం దృష్ట్యా అప్పటి వరకూ గడువు ఇవ్వలేమని, ఈ నెల 15 లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది.మంగళవారం కమిషన్ కార్యాలయంలో జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఈ వివరాలు వెల్లడించారు. గత నెలలో కేసీఆర్‌తోపాటు మొత్తం 25 మందికి (వీరిలో పలువురు ప్రభుత్వ అధికారులు) నోటీసులు ఇచ్చామని, కొందరిని కమిషన్ ఎదుట హాజరుకావలసిందిగా కోరగా, మరికొందరిని లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని పేర్కొన్నామన్నారు. ఛత్తీసగఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం వల్ల కలిగే నష్టంపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(టీఈఆర్సీ)కి ఇంధనశాఖ మాజీ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ 2016 నవంబరు 30వ తేదీన రాసిన లేఖ కీలకమైన సమాచారం అందించిందన్నారు.

## అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా: గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే వాటన్నింటినీ ఆపేస్తామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన తిరుమలాయపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. రెవిన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కాని భూమి సమస్యలుతన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తెలంగాణ ప్రజల కష్టపలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం, ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి పొంగులేటి అన్నారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇళ్ళపై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య బూడిద రాజకీయం..



**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ హయాంలో రామగుండం %చీూజ%లోని ఫ్లైయాష్ తరలింపులో కుంభకోణం జరిగిందని ఆరోపించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భారీగా అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. బూడిద తరలింపులో మంత్రి అదనంగా రోజుకు రూ.50 లక్షలు అక్రమంగా సంపాదిస్తున్నారన్నారు. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 13 లారీలను తానే స్వయంగా పట్టుకున్నానని తెలిపారు. రవాణా శాఖ అధికారులు రెండు లారీలను మాత్రమే సీజ్ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.ఇంత జరుగుతున్నా %చీూజ% అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడే అధికారుల పేర్లను రెడ్ బుక్‌లో రాస్తున్నామని.. తాము అధికారంలోకి వచ్చిన తరువాత అందరి బండారం బయటపెడుతామన్నారు. ఇప్పటికైనా అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తోసిపుచ్చింది. బీఆర్ఎస్ బూడిద రాజకీయాలు చేస్తోందని ఆరోపించింది. %చీూజ% ఫ్లైయాష్‌ను ఎప్పటి నుంచో ఉచితంగా ఇస్తోందన్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మానేరులో ఇసుక దోపిడీకి పాల్పడిందని.. దీనిపై గ్రీన్ ట్రైబ్యూనల్‌కు ఫిర్యాదు చేస్తే వారికి 50 కోట్ల రూపాయల ఫైన్ విధించారని గుర్తు చేశారు. లారీల ఓవర్ లోడ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు.

## సీఎం సచివాలయానికి ఎందుకు దూరంగా ఉంటున్నారు?



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబందించి కోద్ది రోజులగా చాల ఇంట్రేస్టింగ్ విషయాలు కనిపిస్తున్నాయి. గత కోద్ది రోజులుగా సీఎం రేవంత్ సచివాలయానికి దూరంగా ఉండటం ఇప్పుడు హట్ టాఫిక్ గా మారుతుంది. సచివాలయం నుండి కాకుండా ముఖ్యమైన రీవ్యూలు పోలిస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి చేయడం ఇప్పుడు రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. దీనికి ప్రధాన కారణం సచివాలయంలో వాస్తు మార్పులేనా..? అందుకే సీఎం మరో అల్టార్నేటివ్ ను ఆలోచించారా..? అవునా అంటే తాజ ఉదహారణలు అవుననే అనిపిస్తున్నాయి. అసలు తెలంగాణ సచివాలయంలో ఏం జరుగుతుంది.వారం రోజుల క్రితమే తెలంగాణ సచివాలయంలో మార్పులు, చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా సీఎం కాన్వాయ్ ఎంట్రీ ప్రధాన ద్వారాన్ని మార్చబోతున్నారని ప్రచారం జరుగుతుంది. ఇకపై సచివాలయం వెస్ట్ గేట్ (పశ్చిమ) నుంచి కాన్వాయ్‌కు ఎంట్రీ ఉండనుందట. ఈస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ బయటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్.. ఇతర అధికారులు మాత్రం ఈస్ట్ గేటు నుంచి ఎంట్రీ ఉంటుందని తెలుస్తోంది. దీనిలో బాగాంగానే సచివాలయ సింహ ద్వారం అయిన ముందు గేటును మూసివేసారు అధికారులు. రేవంత్ సీఎం అయ్యాక తనదైన శైలిలో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుడుతున్నారు. తొలుత పీసీసీ అధ్యక్ష పదవి వచ్చాక వాస్తుకు తగినట్లుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది.

## కూరగాయల ధరలు కుతకుత.. సామాన్యుడు విలవిల..



**నమస్తే హైదరాబాద్ :** కూరగాయల ధరలు చుక్కలను తాకుతున్నాయి. వంటింట్లో తప్పనిసరైన ఉల్లి ఘాటు కన్నీరు తెప్పిస్తుంటే.. టమాటా ధరలు దడ పుట్టిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలోనే అమాంతంగా పెరిగిపోయాయి ఉల్లి టమాటా ధరలు. హెూల్ సేల్ మార్కెట్లో ఉల్లి 40.. టమాటా 50 రూపాయల ధర పలుకుతోంది.. ఇక రిటైల్ మార్కెట్లో వాటి ధర ఇంకా పైపైకే..! హైదరాబాద్‌లోకి ఎర్రగడ్డ రైతుబజార్‌లో కిలో టమోటా రూ. 50 ఉండగా.. కిలో ఉల్లి రూ. 40గా ఉంది. ఇక బీన్స్ కిలో అయితే రూ. 90కి పెరిగింది. ఏ కూరగాయ అయినా రూ. 50 పైనే పలుకుతోంది. అటు కిలో మిర్చి రూ. 50, బెండకాయ రూ. 55గా పలుకుతోంది. దిగుబడి తక్కువగా ఉండటంతోనే ధరలు ఇలా పెరిగాయని రైతులు అంటున్నారు. అటు ఈ ధరలు చూసి.. జనాలు హడలెత్తిపోతున్నారు.

## ఆస్తి కోసం ఆగిపోయిన అంత్యక్రియలు..




**నమస్తే హైదరాబాద్ :** మారుతున్న కాలం తోపాటు మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్నాయి. మనిషి అంతిమ సంస్కారాలకు కూడా ఆస్తి గోడవలే అడ్డుగోడలుగా మారుతున్నాయి. ఆస్తులు, కేసులతో చివరికి రక్త సంబంధాలు కూడా చిద్రమవుతున్నాయి. తండ్రి ఆస్తి కోసం కోర్టుకెక్కిన ఇద్దరు చెల్లెళ్లు, ఆ కేసును ఉపసంహరించుకుంటేనే అంత్యక్రియలు నిర్వహిస్తామని భార్య భీష్మించుకుంది. దీంతో మూడు రోజులుగా మృతదేహం మార్చురీలోనే మగ్గుతోంది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి చెందిన చీరిక హనుమంతరెడ్డి(48) హైదరాబాద్‌లో ప్రైవేటు బస్సు డ్రైవర్‌గా

2లో

# ఆస్తి కోసం ఆగిపోయిన అంత్యక్రియలు..

పనిచేస్తున్నాడు. హనుమంతరెడ్డి తండ్రి నర్సిరెడ్డి పోస్ట్‌మాస్టర్‌గా ఉద్యోగ విరమణ చేసిన నర్సిరెడ్డి.. మూడేళ్ల క్రితం సూసైడ్ చేసుకున్నారు. నర్సిరెడ్డి పేరిట 7.24 ఎకరాల భూమి ఉంది. తండ్రి నర్సిరెడ్డి ఆస్తిలో తమకూ వాటా కావాలని హనుమంత రెడ్డి తోబుట్టువులైన ఇద్దరు చెల్లెళ్లు కోర్టుకెక్కారు. మరోవైపు తమ్ముడు కరుణాకర్‌రెడ్డితోనూ హనుమంతరెడ్డికి ఆస్తి తగాదాలున్నాయి. ఈ నేపథ్యంలో కొద్ది రోజులుగా ఇద్దరు చెల్లెళ్ళు, సోదరుడితో హనుమంత రెడ్డికి ఆస్తి తగాదాలు ఎక్కువయ్యాయి. దీంతో తీవ్ర మానసిక వేదనకు గురైన హనుమంత రెడ్డి స్వగ్రామం పంతంగికి వచ్చి సెల్ఫీ వీడియో తీసుకుని, ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే, తన భర్త మృతికి ఆడపడుచులు, మరిదే కారణమని హనుమంతరెడ్డి భార్య స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసు కేసుతో భయపడిన ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడు కరుణకర్ రెడ్డి.. కేసును ఉపసంహరించుకోవాలని బంధువులు, గ్రామ పెద్దల ద్వారా హనుమంతరెడ్డి భార్య స్వప్నపై ఒత్తిడి తెచ్చారు. ఆస్తి విషయమై కోర్టులో ఉన్న కేసును ఉపసంహరించుకుంటేనే.. పోలీస్ కేసు ఉపసంహరించుకుని అంత్యక్రియలు నిర్వహిస్తామని హనుమంతరెడ్డి భార్య స్వప్న, ఆమె బంధువులు మొండికేశారు. దీంతో మూడు రోజులుగా హనుమంత రెడ్డి మృతదేహం చౌటుప్పల్ మార్చురీలో మగ్గుతోంది. కోర్టు కేసు ఉపసంహరణకు సోదరుడు, చెల్లెళ్లతో బంధువులు చర్చిస్తున్నారు. కోర్టు సమయంలోపు ఒప్పించి, కేసు ఉపసంహరించుకున్న తర్వాత అంత్యక్రియలు నిర్వహించేందుకు బంధువులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# నర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




ఘట్కేసర్ జూన్ 11 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని సర్కారీ దావఖానా లో బాలు నాయక్ ఆధ్వర్యంలో నర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం సూపరిన్డెంట్ కి సమర్పించారు. బాలు నాయక్ మాట్లాడుతూ గత 25 ఏళ్ల నర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యల మీద ఏ గవర్నమెంట్ చర్య తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. మెడికల్ వ్యవస్థలో కొన్ని మార్పులకై ఈ పోరాటం. తెలంగాణ వైద్యవిధాన పరిషత్ అటానమస్ ను రద్దు చేసి వైద్య ఆర్యోగ శాఖాలో విలీనం చేయాలి.టి వి వి పి లో 1999 బ్యాచ్ నుండి పెండింగ్ లో ఉన్న అందరికి వెంటనే ప్రమోషన్స్ యివ్వాలి. జి.వో నెం. 317 ద్వారా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి. నర్సింగ్ క్యాడర్ కోసం ప్రత్యేకంగా జెడి,విడి పోస్టు సృష్టించాలి. నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి. కొత్తగా రిక్ర్యూట్మెంట్ అయిన నర్సింగ్ ఉద్యోగస్తుల బకాయి వేతనాలు చెల్లించాలి. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఉద్యోగస్తులు వసంత, దేవమని, జానకి, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

# అయిల్ పామ్ సాగుతో ఎక్కువ లాభాలు

- వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్‌పై దృష్టి సారించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 11: వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండలం గుమ్మడివెల్లి గ్రామంలో ఆయన నివాసంలో పతాంజలి కంపెనీ ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. పంట కాపునకు వచ్చిన తరువాత ఏడాదిలో ఎకరానికి లక్ష వరకు లాభం రానుందని చెప్పారు. రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని పతంజలి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. 193 రూపాయలు ఉన్న మొక్కకు ?20 చొప్పున తీసుకొని 173 రూపాలు సబ్సిడీ ఇస్తుందన్నారు. డ్రిప్ సిస్టానికి ఎస్సీ ఎస్టీ వారికి 100% సబ్సిడీ ఇవ్వగా జీఎస్టీ మాత్రమే చెల్లించాలని తెలిపారు. బిసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 10% నగదుతో పాటు జిఎస్టి చెల్లించాలని, ఓసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 20% నగదు తో పాటు జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఈ సమావేశంలో పతాంజలి ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రాచలం, రమేష్, కర్ణాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజు చిత్రపటానికి నివాళు లర్పించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని చిన్న మడూర్ గ్రామానికి చెందిన యువజన నాయకుడు కుక్కల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు. మృతి చెందిన కుక్కల రాజు ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతర కుటుంబ సభ్యులను పరమర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ దశరథ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్, గుగులోతు రాజేంద్ర నాయక్, దాసగాని రాజు, చంద్రశేఖర్, హరీష్ ,రాజు ,సమ్మయ్య ,అనిల్, నల్ల రాజు ,నల్ల అనిల్, సోషల్ మీడియా స్వాతి క్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి ఆమడ దూరంలో తిరుమలగిరి .. పట్టించుకోని ప్రజాప్రతినిధులు





నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరితిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ కలగానే మిగిలిపోతున్నది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మాణం కోసం తిరుమలగిరి పట్టణ ప్రజలు స్థలాన్ని సేకరించి అట్టి స్థలం లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మించాలని ఆ స్థలంలో 1984 ఆనాడు ఉన్నటువంటి మంత్రి దామోదర్ రెడ్డి శంకుస్థాపన చేసి నేటికీ 30 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు కాలేజీ నిర్మాణం జరుగ లేదని ఎన్నికలలో ప్రచారం చేసుకోవడానికి తప్ప ఈ ప్రాంత విద్యార్థులకు ఒరిగింది ఏమీ లేదనీ పలువురు ప్రజలు తెలిపారుచివరికి కొంతమంది రాజకీయ సొంత ప్రయోజనాల కోసం కాలేజీ స్థలాన్ని నిర్వీర్యం చేసిన చరిత్ర ఈ ప్రాంత నాయకులకు ఉన్నది కానీ అనేక మంది రాజకీయ నాయకులకు ఎన్నికలు రాగానే తిరుమలగిరి కాలేజీ , బస్టాండు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ,అగ్నిమాపక కేంద్రం తిరుమలగిరి ఎక్స్ రోడ్ నందు బస్సు సెల్లర్ మరుగుదొడ్లు తిరుమలగిరి మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి రెవిన్యూ డివిజన్ ఈ ప్రాంత ప్రజలకు కావలసిన అనేక వనరులు వసతులు కల్పిస్తామని ఎన్నికలు రాగానే వాగ్దానాలు చేస్తున్న నాయకులు కోకొల్లలు ప్రజాప్రతినిధులు మారినా పాలకులు మారినా తిరుమలగిరి పరిస్థితి మాత్రం మారటం లేదు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రస్తావన రాగానే పాలాభిషేకాలు పూలదండలు మా అమాయకమైన ప్రజలు పాలకుల మాటలు నమ్మి మోసపోతూనే ఉన్నారు ఇప్పటికైనా ఇక్కడ చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు అవసరాలరీత్యా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ జూనియర్ కాలేజీ ఈ ప్రాంతంలో లేక అనేకమంది విద్యార్థులు మధ్యం తరపున విద్య ఆపవలసిన పరిస్థితి ఏర్పడింది తిరుమలగిరి మండల పరిసర ప్రాంత విద్యార్థులారా మేధావులారా విద్యావంతులారా వివిధ పార్టీల రాజకీయ నాయకులారా ఆలోచించండి తిరుమలగిరి మండల అభివృద్ధికి కలసి పోరాడితే పోయేది ఏమీ లేదు పోరాడి తే వస్తాయనీ జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు

# భారతి సిమెంట్ టెక్నికల్ సమ్మిట్ లో పాల్గొన్న మేయర్..



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సవేరా ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన " భారతి సిమెంట్ టెక్నికల్ సమ్మిట్ " కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... సవేరా ఏజెన్సీ ఎప్పుడు బిల్డర్లకు ప్రత్యేకంగా సరసమైన ధరలకు సిమెంట్ అందిస్తుందన్నారు. ఈ ప్రాంత బిల్డర్స్ సవేరా ఏజెన్సీ అభివృద్ధికి సహకరించి దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద డీలర్ గా ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఎలాంటి టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉత్పన్నమైనా కంపెనీ టీం త్వరగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఇలాంటి పరస్పర సహాయ సహకారాలు ఉంటే సంస్థతో పాటు వినియోగదారులకు లబ్ది చేకూరుతుందన్నారు. సవేరా ఏజెన్సీ మానేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ...వినియోగదారులకు మెరుగైన, సరసమైన సేవలు అందించడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి బిల్డర్స్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సహాయ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ రమేష్, వై సంజీవరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ మరియు బిల్డర్ సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాంకు మేనేజర్ కే, సైబర్ నేరగాళ్ల కుచ్చుటోపి



నమస్తే హైదరాబాద్ : సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించి, మోసపోకుండా చూడాల్సిన ఓ బ్యాంకు మేనేజరే వారి చేతిలో సైబర్ క్రైమ్ నేరస్తుల చేతిలో బలయ్యాడు. తన ఫోన్కు వచ్చిన మేసేజ్ను క్లిక్ చేసిన మేనేజర్కు సైబర్ నేరగాళ్లు న్యూడ్ ఫొటోస్ షేర్ చేస్తామంటూ బెదిరింపులకు గురి చేయడంతో మేనేజర్ రూ.1లక్ష 56 వేలు వారి ఖాతాలో జమ చేశారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్ ఫోన్కి వారం రోజుల క్రితం మెసేజ్ రూపం ఒక లింక్ వచ్చింది. వెంటనే ఆ లింక్ ఓపెన్ చేయడంతో ఫోన్ హాక్ చేశారు. సైబర్ నేరగాళ్ళు తన వాట్సాప్ డిపిని న్యూడ్ ఫోటోగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారు. మొదట్లో వాళ్లు అడిగినట్లు డబ్బులు ఇచ్చాడు. వాళ్ళ వికృత చేష్టలకు భయపడి రూ. లక్షా 56 వేల రూపాయలు ఇచ్చినా వదలలేదు. బ్యాంకు మేనేజర్ కాంటాక్ట్స్ ఉన్న 300 మందికి న్యూడ్ ఫోటోలను పంపి ఇంకా ఎక్కువ డబ్బులు కావాలని డిమాండ్ చేశారు. దింతో మోసపోయానని గ్రహించిన బ్యాంకు మేనేజర్ చేసేదేమీ లేక తీవ్ర ఆవేదనతో నాగర్ కర్నూల్ సైబర్ క్రైమ్ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేశాడు.

# మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీంలు అప్రమత్తంగా ఉండాలి..

- వాటర్ లాగింగ్ పాయింట్లపై స్పెషల్ ఫోకస్..
- మూడు ఎమర్జెన్సీ బృందాల ఏర్పాటు..
- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.




మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మాన్సూన్ టీమ్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమీషనర్ త్రిశేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా



అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వరదలతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు 3 షిఫ్ట్ ల్లో పనిచేయుటకు 3మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటు చేశారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చోట సూచిక బోర్డులు, ఓపెన్ నాలాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు, కల్వర్టులు,డ్రైనేజి, కాలువలలో పూడికలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఏఈ బిక్షపతి, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ బిల్ కలెక్టర్ హేమంత్ అరెస్ట్, రిమాండ్ కు తరలింపు



మేడ్చల్ జిల్లా ,ఘట్కేసర్ (నమస్తే హైదరాబాద్): మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ లోని బిల్ కలెక్టర్ చేతివాటంతో మూడు కోట్లు స్వాహా. 2021 నుండి 2023 వరకు బ్యాంకులో అమౌంట్ జమ చేస్తానని తన సొంత అవసరాలకు వాడుకున్న హేమంత్. డబ్బులు సంబంధించి 2023 ఆగస్టులో ఆడిటింగ్ జరపగా మున్సిపల్ డబ్బులు హేమంత్ వాడుకున్నట్లు తెలిసింది. ఇందులో గతంలో పని చేసిన వారి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ ఫిర్యాదుతో హేమంత్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందులో బడా బాబుల హస్తమున్న, అధికారుల హస్తమున్న, ఎవరిని వదిలిపెట్టమని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఘట్కేసర్ సీఐ సైదులు తెలిపారు....

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు గుండారపు చక్రపాణి లలిత వేణువంక సుమన్ శ్రీవిద్య,నీటి దాత కాడపాక మహేందర్,సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ ద్వారా “ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం” అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్



కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు.ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కె రాజేశ్వరి, జే చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, కాడపాక మహేందర్, దాగం తిరుపతి, దుగుట విలాస్, పోతురాజుల తిరుపతి, బందల ఆశీస్ ,ఎస్ డి షాహిన్, డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# రాంబోజి గూడెం వాగులో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్




దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల పరిధిలోని రాంబోజి గూడెం వాగు పరివాహక ప్రాంతాల్లో మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి వాగులోని పరిసర ప్రాంతాల్లో పర్యటించారు . అక్కడున్న బోర్లను చూసి భూగర్భ జలాల అడుగంటి పోకుండా ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. అక్కడున్న రైతులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇసుకను తీయడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని అడిషనల్ కలెక్టర్ కి తెలియజేశారు ఇచ్చిన పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు అడిషనల్ కలెక్టర్ ని కోరారు.

# ఈ నెల 15,16 తేదీలలో భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి - సిపిఎం




నమస్తే హైదరాబాద్ : ఈ నెల 15,16 తేదీలలో భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను సిపిఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం ఆఫీసులో భూదాన్ పోచంపల్లి మండల,పట్టణ కమిటీల సంయుక్త సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షత జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాలుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ వానకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం నేటికీ అందించ లేదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని కోరారు. భూదాన్ పోచంపల్లి మండలంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో నూటికి 99 మంది రైతులు దొడ్డు రకం వడ్లను పండిస్తారని రాష్ట్ర ప్రభుత్వమేమో సన్న రకాలకే బోనస్ ఇస్తామని అనడం కరెక్ట్ కాదని అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని నర్సింహ సూచించారు. అన్ని వ్యవసాయ మార్కెట్లలో రైతులకు సబ్సిడీల మీద అన్ని రకాల విత్తనాలు అందించాలని నర్సింహ కోరారు. జిల్లాలోని ముఖ్యమైన సిపిఎం కార్యకర్తలకు ప్రస్తుత దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పులు దానికి అనుగుణంగా తీసుకోబోయే పోరాటాల గురించి కార్యకర్తలను రాజకీయంగా సిద్ధం చేయడానికి భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో 15,16 తేదీలలో క్లాసులు నిర్వహిస్తున్నామని ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మిరియం వెంకటేశ్వర్లు బోధిస్తారని నర్సింహ తెలియజేశారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాల్ నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మదు, మండల, పట్టణ కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కలుకూరి బిక్షపతి, గూడూరు కృష్ణారెడ్డి, గూడూరు రాంరెడ్డి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలి

నమస్తే హైదరాబాద్ : గత కొద్ది రోజులుగా మన సూర్యాపేట జిల్లాలోని హుజుర్‌నగర్ సర్కల్ పోలీసు స్టేషన్ పరిధిలో కొంత మంది సైబర్ మోసాలకు గురి అవుతున్నారని సీఐ చరమండరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టి మోసాలు ఈ క్రింది విదంగా ఉంటాయని మేము పోలీసులమని మేము బ్యాంక్ వాళ్ళమని చెప్పి మీకు ఓటిపి పంపించి దాని ద్వారా డబ్బులు ట్రాన్సఫర్ చేసుకుంటున్నారని ఇంకా ఎక్స్ ఎఎస్సై పోలిసు లేదా బ్యాంక్ మేనేజర్ గతంలో నేనూ ఏఎస్సై అని చెప్పి డబ్బులు ట్రాన్సఫర్ చేయించుకున్నారని అట్టి విషయంలో కేసులు కూడా చేయడం జరిగిందని ఆన్లైన్ మీకు గిఫ్ట్ లు వచ్చినవి అని ఒక లింక్ పంపిస్తారని మీ యొక్క ఏటిఎం బ్లాక్ అయింది అని చెప్పి, దానికి సంబందించిన వివరాలు అడుగుతారని వీ ం యొక్క బ్యాంక్ అక్కౌట్ కి ఆధార్ లింక్ చెయ్యాలి అని వివరాలు అడుగుతారని మీరు ఇంటి వద్దనే ఉండి పార్ట్-టైమ్ ఉద్యాగం చెయ్యొచ్చు అని మీ యొక్క వివరాలు అడుగుతారని క్రెడిట్ కార్డ్స్ అని చెప్పి మీ యొక్క కెవైసీ వివరాలు అడుగుతారని మీకు ఆన్లైన్ లో ఫేస్ బుక్ , ఇన్స్టాగ్రామ్ లలో వస్తువులు తక్కువగా వాస్తవి అని చెప్పి నమ్మిస్తారని ఫేస్-బుక్ లలో తెలియని వారు మీకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి మీతో న్యూడ్ గా వీడియో కాల్ మాట్లాడి దానిని రికార్డు చేసి మిమ్మలను బ్లాక్-మెయిల్ చేసి మీ నుండి డబ్బులు డిమాండ్ చేస్తారని మీకు ఆన్లైన్ లో టాస్క్ లు అని చెప్పి దానికి మీకు డబ్బులు వాస్తవి అని నమ్మించి మీ డబ్బులు కాజేస్తారని వీ ం s ం మాయమాటలు చెప్పి క్యూఆర్ కోడ్ లు పంపించి వాటిని మీరు స్కాన్ చేయగానే డబ్బులు కాజేస్తారు మీకు ఆన్లైన్ లో లింక్ లు పంపి వాటి ద్వారా మీ ఫోన్/కంప్యూటర్ లను హ్యాక్ చేసి మీ యొక్క వివరాలు దొంగాలిస్తారని ఎవ్వరూ అయిన మేము పోలీసు వారిమి అని చెప్పితే డబ్బులు పంపించ వద్దు అని ఇంకా అనేకమైన రూపాలలో మిమ్మలను నమ్మించి మీ యొక్క వివారాలు సేకరించి వాటి ద్వారా మీ పేరు మీద సిమ్ కార్డ్స్ మరియు బ్యాంక్ అక్కౌంట్ లు తీసుకొని వాటి ద్వారా ఆన్లైన్ ఫ్రాడ్ లు చేస్తారని మన హుజూర్నగర్ సర్కల్ లో మొత్తం 51 కేసులలో మొత్తం రూపాయలు దాదాపుగా 96 లక్షల రూపాయలు పోగొటుకున్నారని వాటిలో వెంటనే ఫ్రాడ్ అని గమనించి సైబర్ క్రైమ్ హెల్ప్ లైన 1930 నెంబర్ కి కాల్ చెయ్యడం వలన అట్టి డబ్బులు పుట్ ఆన్ హెూల్డ్ (ఫుట్ ఆన్ హెూల్డ్ -బ్యాంక్ ఫ్రీజ్) కావడం జరుగుతుందని , ఫ్రీజ్ అయిన డబ్బుల కోసం మేము బ్యాంక్ కి మరియు అట్టి అక్కౌంట్ హెూల్డెర్స్ కి నోటిస్ లు పంపి గౌరవ కోర్ట్ వారి ఉత్తర్వులతో మేము మొత్తం 26 లక్షల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని కావున హుజూర్నగర్ సర్కల్ పరిధిలోని ప్రజలకు సైబర్ ఫ్రాడ్ లు గమనించి ప్రజలంతా జాగ్రతగా ఉండాలని మా యొక్క విజ్ఞప్తి అని ఒకవేళా సైబర్ ఫ్రాడ్ జరిగినచో వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నెంబరుకి కాల్ చెయ్యగలరని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమండరాజు మనవి చేసారు.

# బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ బోనాల పండుగ

నమస్తే హైదరాబాద్ :ట నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామం లో బొడ్రాయి ప్రథమ వార్షకోత్సవ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటికో బోనం పూజించి అంగరంగ వైభవంగా డప్పుల మధ్య బొడ్రాయి దగ్గర ప్రదర్శన తో మొక్కులు తీర్చుకునీ ఆక్కడి నుంచీ ర్యాలీగా బోనాలతో పోచమ్మ గుడి దగ్గరకు వెళ్ళి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్య క్రమం లో తాజా మాజీ సర్పంచ్ దేవి సెవ్య. ఉప్ప సర్పంచ్ తీర్పతమ్మ. చిత్ర సేనా రెడ్డి. గ్రామ కమిటీ సభ్యులు చాన్ది బాయ్ రాజు.శ్రీనివాసులు. శంకర్. గ్రామ పెద్దలు. ప్రజలు. మాహిలలు. తది తరులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



# సినిమా



## ట్రోల్స్ పై గుప్పెడంత మనసు నటి జ్యోతిరాయ్



బుల్లితెరపై కార్తీక దీపం తర్వాత ఆ రేంజ్ టీఆర్పీ అందుకున్న సీరియల్ గుప్పెడంత మనసు. ఈ సీరియల్లోని ప్రతి పాత్రకు.. వారి నటనకు ప్రత్యేక అభిమానులు ఉన్నారు. రిషి, వసుధార, మహేంద్ర, జగతి మేడమ్ పాత్రలకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఇందులో జగతి మేడమ్ పాత్రలో సహజ నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది జ్యోతిరాయ్. కట్టుబొట్టు.. హుందాతనం, న్యాచురల్ యాక్టింగ్ తో జగతి మేడమ్ పాత్రకు మరింత గుర్తింపు తీసుకువచ్చింది జ్యోతిరాయ్. అయితే సీరియల్లో ఎంతో సంప్రదాయంగా కనిపించే జ్యోతిరాయ్ బయట మాత్రం చాలా డిఫరెంట్. ముఖ్యంగా సోషల్ మీడియాలో నిత్యం గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నానా హంగామా సృష్టిస్తుంది. చిట్టి గౌనులతో ఫోటోషూట్స్ చేయడం.. అలాగే తనకంటే చిన్నవాడైన దర్శకుడిని రెండో పెళ్లి చేసుకోవడంతో జ్యోతిరాయ్ పై నెటిజన్స్ మండిపడ్డారు. ముఖ్యంగా నెట్టింట జ్యోతిరాయ్ గ్లామర్ ఫోటోస్ చూసి ఓ రేంజ్ లో ట్రోల్ చేశారు. తాజాగా తన పై వచ్చిన ట్రోల్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యింది జ్యోతిరాయ్.ప్రస్తుతం ఏ మాస్టర్ పీస్ అనే సినిమాలో కథానాయికగా నటిస్తుంది జ్యోతిరాయ్. త్వరలోనే ఈ సినిమా అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న జ్యోతిరాయ్ తన గురించి వచ్చిన ట్రోల్స్ పై రియాక్ట్ అయ్యింది. ప్రస్తుతం తాను ఉన్న సినీ ప్రొఫెషన్లో అని.. అందుకు తగినట్లుగానే తనను తాను మార్చుకున్నట్లు తెలిపింది. మోడ్రన్ పాత్రలు వస్తే వాటికి తగ్గట్లుగా.. ట్రెడిషనల్ పాత్రలు వస్తే అందుకు తగ్గట్లుగానే మారిపోతానని తెలిపింది. తనను ట్రోల్స్ చేసేవారి మెంటాలిటీకి సంబంధించినదని.. వాళ్లు ట్రోల్స్ చేస్తారని తాను ఫోటోస్ షేర్ చేయడం లేదని తెలిపింది.ప్రస్తుతం సోషల్ మీడియాలోనే అంతా నడుస్తుందని.. కనుక నేను ఇలాగే ఉంటానంటే కుదరదని చెప్పుకొచ్చింది. తనను ఇప్పటికీ గుప్పెడంత మనసు జగతి పాత్రలోనే చూస్తున్నారని.. కానీ అంతకు ముందు ఓ షోలో దాదాపు 60 ఎపిసోడ్స్ మోడరన్ డ్రస్సులో చేశానని తెలిపింది.

# నిమ్మరసం ఎక్కువగా తాగుతున్నారా..?



నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల కూడా శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. నిమ్మరసం ఎక్కువగా తీసుకోవడం వల్ల తరచుగా మూత్రవిసర్జన వస్తుంది. దీని వల్ల శరీరం నుంచి నీరు ఎక్కువగా విడుదలవుతుంది. ఇది కాకుండా, ఎలక్ట్రోలైట్స్, సోడియం వంటి మూలకాలు మూత్రం ద్వారా శరీరంలోంచి వెళ్లిపోతాయి.. ఇది కొన్నిసార్లు డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. అంతేకాదు.. నిమ్మరసం ఎక్కువగా తీసుకోవడం వల్ల నోటి ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది దంత క్షయానికి కూడా కారణం కావచ్చు. ఇది దాని ఆమ్ల స్వభావం కారణంగా దంతాల సున్నితత్వాన్ని కలిగిస్తుంది. కాబట్టి శరీరాన్ని తాజాగా ఉంచుకోవడంతోపాటు దంతాలు, చిగుళ్ల ఆరోగ్యం గురించి కూడా ఆలోచించాలి.నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్‌తో పాటు ఆక్సలేట్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో క్రిస్టల్స్ రూపంలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది మూత్రపిండాలలో రాళ్ల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. మీకు కిడ్నీ వ్యాధి ఉన్నట్లయితే, నిమ్మకాయ రసం తక్కువగా తీసుకోవటం మంచిది. ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే ఎసిడిటీ సమస్య పెరుగుతుంది. అలాంటి వారు ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగకపోవడమే ఉత్తమం. నిమ్మకాయలో అధిక మొత్తంలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఎసిడిటీని పెంచుతుంది. నిమ్మరసం ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాల సున్నితత్వాన్ని పెంచుతుంది. దీంతో దంతాలను రక్షించే ఎనామిల్ కూడా బలహీనపడుతుంది. దంతాల సున్నితత్వం ఉన్నవారు నిమ్మకాయను ఎక్కువగా ఉపయోగించకూడదు. నిమ్మకాయను ఎక్కువగా తీసుకోవడం ఎముకలకు కూడా ప్రమాదకరం. నిమ్మరసం ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకలు బలహీనపడతాయి. దీన్ని తాగడం వల్ల ఎముకల్లో నిల్వ ఉన్న క్యాల్షియం వేగంగా కరిగిపోవడం ప్రారంభమవుతుంది. శరీరం నుండి మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది.

# ఈ నీరు చాలా పవర్‌ఫుల్ గురూ..!



ప్రస్తుత కాలంలో మధుమేహం కేసులు నానాటికి పెరిగిపోతున్నాయి. డయాబెటిస్ కు ముఖ్య కారణం పేలవమైన జీవనశైలి, ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారం అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే.. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకునేందుకు నిత్యం చర్యలు అవసరం.. మధుమేహం ప్రధాన ఆరోగ్య సమస్య కావున.. ఆహారం, పానీయాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. మధ్యమధ్యలో ఏదైనా తింటే షుగర్ లెవెల్ పెరుగుతుంది.. ఈ సమస్య నుంచి బయటపడాలంటే లైఫ్ స్టైల్, డైట్ మెరుగవ్వాలి. అందుకోసం.. షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేసే హోం రెమెడీస్ గురించి తెలుసుకోవడం ముఖ్యం.. అలాంటి వాటిలో లవంగం ఒకటి.. లవంగాలు షుగర్ ను కంట్రోల్ చేసేందుకు సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.లవంగం నీరు ఆరోగ్య ప్రయోజనాలు..

చక్కెర స్థాయిలను నియంత్రించడంలో లవంగం నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. షుగర్ లెవెల్స్ ని కంట్రోల్ చేయడం ఇందులోని గుణాల్లో ఒకటి.. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు లవంగాలను ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుందాం


మధుమేహ వ్యాధిగ్రస్తులు లవంగాలను ఎలా ఉపయోగించాలి?

లవంగం డికాక్షన్: లవంగం డికాక్షన్ షుగర్ లెవెల్ ని కంట్రోల్ చేయడంలో బాగా ఉపయోగపడుతుంది. దీని కోసం, ఒక గ్లాసు నీటిలో 8-10 లవంగాలను వేసి మరిగించాలి. ఆ తర్వాత నీటిని ఫిల్టర్ చేసి కాస్త చల్లారిన తర్వాత తాగాలి.తేనె %-% లవంగం నీరు: లవంగం నీటిలో తేనె కలుపుకుని తాగవచ్చు. దీని కోసం ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు 4-5 లవంగాలను ఒక గ్లాసు నీటిలో వేసి నానబెట్టండి. ఆ తర్వాత ఉదయాన్నే లేచి ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగండి. లేకపోతే కొంచెం వేడి చేసి దానిలో తేనె వేసుకొని తాగవచ్చు..అలాగే ఒక లవంగాన్ని ఎప్పుడో ఒకప్పుడు నోటిలో కొంతసేపు ఉంచుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవచ్చు..

అయితే రోజులో మీకు నచ్చిన విధంగా లవంగాలను తినవచ్చు.. దాని గుణాలు ఏమాత్రం తగ్గవు. ఆహారంలో మసాలాగా కూడా ఉపయోగించవచ్చు. ఇది శరీరంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది.. ఇంకా చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది.. అంతేకాకుండా, లవంగాలు అనేక ఇతర సమస్యల నుంచి బయటపడటంలో కూడా మేలు చేస్తాయి.

# ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్‌పై వ్లాగ్.






అమెరికాలో క్రికెట్‌కు ఆదరణను పెంచడానికి, %×జజ% ఈసారి %ట%20 ప్రపంచ కప్ %ఖూూ%-వెస్టిండీస్‌లలో సంయుక్తంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా భారత్-పాకిస్థాన్‌ల మధ్య పోరును ఈసారి న్యూయార్క్‌లో నిర్వహించారు. అయితే ఈ ముఖ్యమైన మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ లో ఒక దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కు సంబంధించి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న ఒక ఫేమస్ యూట్యూబర్‌ని కరాచీ భద్రతా సిబ్బంది చంపేశారు. ఆదివారం భారతదేశం, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్‌కు ముందు, సాద్ అహ్మద్ అనే వ్లాగర్ కరాచీలోని ప్రధాన మొబైల్ మార్కెట్‌కి వెళ్లారు. అందరితో మాట్లాడుతుండగా క్రికెట్ వీడియో తీస్తున్న సాద్ కు సెక్యూరిటీ గార్డు ఎదురయ్యాడు.అదే సమయంలో భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ గురించి భద్రతా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కానీ ఈసారి అతను వ్లాగ్‌లో కనిపించడానికి నిరాకరించాడు. అయితే పదే పదే ప్రశ్నించడంతో కోపోద్రిక్తుడైన సెక్యూరిటీ గార్డు సాద్ అహ్మద్ తో వాగ్వాదానికి దిగాడు. గొడవ కాస్తా పెద్దది కావడంతో సెక్యూరిటీ గార్డు తన తుపాకీతో సాద్ అహ్మద్‌పై కాల్పులు జరిపాడు. కాల్పులు జరిగిన వెంటనే పాకిస్థానీ యూట్యూబర్‌ను స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. అయితే అతడిని కాపాడలేకపోయామని వైద్యులు తెలిపారు.యూట్యూబర్‌ను చంపిన సెక్యూరిటీ గార్డును కరాచీ పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఈ అరెస్టు తర్వాత, ఈ కేసు వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు సాద్ అహ్మద్ హత్య పాకిస్తాన్‌లో తీవ్ర సంచలనం రేపుతోంది. అలాగే భద్రతా సిబ్బంది తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..